

కాటారం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మహదేవపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

- మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- పుట్ట మధూకర్‌ను గెలిపించాలి
- కారు గుర్తుకు ఓటేయ్యాలని వినతి

మహదేవపూర్, నవంబర్ 18 : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గడపగడపకూ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. శనివారం మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటంటికి వెళ్లి ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ మహిళా డివిజన్ అధ్యక్షురాలు కే గీత, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, ఎంపీటీసీ చల్ల పద్మా ఓదెలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జక్కయ్య, పట్టణ అధ్యక్షుడు కూర తోట రాకేశ్, మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, సీనియర్ నాయకులు అన్కారీ ప్రభాకర్, తడకల రమేశ్, శ్రీహరి, తలారి గట్టయ్య, యూత్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాటారంలో..

కాటారం : మండలంలోని ధర్మసాగర్, విలాసాగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్ ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టోను వివరించారు. ప్రచారంలో ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు కే రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తోట రాంచందర్, మహిళా మండల అధికార ప్రతినిధి బొల్లం రజినీ, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య, ఎస్సీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, దుర్గం తిరుపతి, బొడ్డు రాజబాపు, శ్రీలక్ష్మి చౌదరి తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరం : ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

### కాళేశ్వరంలో..

కాళేశ్వరం : బీఆర్ఎస్ మంథని నియోజక వర్గం అభ్యర్థి పుట్ట మధూకర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాళేశ్వరం సర్పంచ్ వసంతా మోహన్‌రెడ్డి కోరారు. శనివారం కాళేశ్వరంలోని ఎస్టీ కాలనీ, కొండ్రవాడ, ఎస్సీ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రతి వార్డుకు వెళ్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామ అధ్యక్షుడు రమేశ్, మాజీ ధర్మకర్త ఓగేశ్, సడవలి, సురేశ్, ఇమ్రాన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు

మహదేవపూర్, నవంబర్ 18 : మండల పరిధిలోని అంబట్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. క్రమం తప్పకుండా సకాలంలో వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మషూక్‌అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్‌ఎంలు కనకదుర్గ, శైలజ, ఆశ కార్యకర్తలు శారద తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి బహుమతి అందిస్తున్న నోడల్ అధికారి ప్రభాకర్

## విద్యార్థుల ఉన్నతికి కృషి

వెంకటాపూర్, నవంబర్ 18 : విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నామని నోడల్ అధికారి టీ ప్రభాకర్, హెచ్‌ఎం కోకిల శ్రీరంగం అన్నారు. మండలంలోని పాలంపేట పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి టీ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థుల పురోగతి అభివృద్ధి పథంలో ఉందన్నారు. తల్లిదండ్రులు ప్రతి నెల మీటింగ్‌కు విధిగా హాజరు కావాలన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీ రమేశ్, ఈ రాజు, బీ వేణు, ఎం నరసింహాస్వామి, వీ రమేశ్, బెస్ట్ పేరెంట్స్ బోడ రమాదేవి, బుర్ర సుమలత, అనసూయ, మల్లేశ్వరి, మమత, రాధిక, రాణి తదితరులు పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు

## జాతీయ రహదారిపై ముమ్మరంగా తనిఖీ

వాజేడు, నవంబర్ 18 : మండలంలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద 163 జాతీయ రహదారిపై శనివారం ఎస్సై చావాళ్ల వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. బ్యాగులు సోదా చేసి అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. వాహన పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు.



వైద్యుడితో మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ దేవరాజం

## చదువులో రాణించాలి

### ఇంటర్ జిల్లా నోడల్ అధికారి దేవరాజం

మహదేవపూర్, నవంబర్ 18 : విద్యార్థులు చదువులో రాణించాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి దేవరాజం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఎంపీహెచ్‌డబ్ల్యూ ఒకేషనల్ విద్యార్థుల శిక్షణను ఆయన పరిశీలించారు. అనంతరం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వైద్యులతో మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. సకాలంలో సిలబస్, ప్రాక్టికల్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు ప్రసాద్, సరిత, సదాశి, సంధ్య, శైలజ, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ మున్సిపల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక



దుగ్గెన స్వామి



వేల్పుల భాస్కర్

కృష్ణకాలనీ, నవంబర్ 18 : భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు బూర్గు రవి ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ మున్సిపల్ ఉద్యోగుల సంఘం కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మున్సిపల్ ఉద్యోగుల సంఘం భూపాలపల్లి శాఖ అధ్యక్షుడిగా దుగ్గెన స్వామి, ఉపాధ్యక్షుడిగా బండి శ్రీనివాస్, కార్యదర్శిగా వేల్పుల భాస్కర్, సహాయ కార్యదర్శిగా రాసూరి శ్రీనివాస్, కోశాధికారిగా వీర్నేని ప్రత్యూష, కార్యనిర్వాహక సభ్యులుగా జాటోత్ కల్‌రామ్, చిన్నపెల్లి శ్రీనివాస్, బరిగెల విక్రమ్, బూపెల్లి నారాయణ, మేకల కుమారస్వామి, కరీముల్లాఖాన్, పాగే రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దశరథరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుపై అవగాహన

గార్ల, నవంబర్ 18 : మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో శనివారం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎస్సై బానోత్ వెంకన్న, సీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్ కుమార్ జాదవ్, ఉపాధ్యాయులు మాలోత్ శివ, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో 600 కుటుంబాలు చేరిక

గార్ల, నవంబర్ 18 : మండలానికి చెందిన వైఎస్సార్‌టీపీ నుంచి 600 కుటుంబాలు లక్కినేని సుధీర్‌బాబు ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ పార్టీ కుండువా కప్పి ఆహ్వానించారు. బీఆపార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్నవారిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

## పేరూరులో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

వాజేడు, నవంబర్18 : బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కోరుతూ శనివారం మండలంలోని పేరూరు గ్రామ పంచాయతీలో నాయకులు ఇంటింటికి వెళ్లి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఇప్పుడు పార్టీ ఇచ్చిన హామీలను వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సోమిడి నర్సింహారావు, ఎంపీటీసీ గుడివాడ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు తాడూరి సంపత్, బొల్లె ఆదినారాయణ,అట్టం రఘుపతి , సరిత, మల్లయ్య పాల్గొన్నారు.



పేరూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పోలీసుల కవాతు

నర్సింహులపేట, నవంబర్ 18: శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని సీఐ సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని ముంగిమడుగు, పెద్దనాగారం, బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి గ్రామాల్లో పారా మిలటరీ దళాలతో కలసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద నిత్యం నిఘాను పటిష్టం చేసి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై జీ సతీశ్, సీఆర్‌పీఎఫ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిగా రాజబాపు



కాటారం, నవంబర్ 18 : మండలంలోని చిద్నెపల్లి సోషల్ మీడియా ఇన్‌చార్జిగా అంతర్గాం రాజబాపును నియమించారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు నియమించినట్లు బీఆర్ఎస్ నాయకుడు వంగల రాజేంద్రచారి తెలిపారు. పార్టీ నాయకులకు రాజబాపు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

గణపురం, నవంబర్ 18 : మండల కేంద్రానికి చెందిన మల్యాల మహేందర్ కుమారుడు సాత్విక్ (3) అనారోగ్యంతో మృతి చెందాడు. సర్పంచ్ నారగానీ దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి, శ్రీనివాస్, మోహన్, రాజేందర్, సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.